తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
శుక్రవారం
26 సెప్టెంబర్ 2025
Follow :




## డాక్టర్ ఎన్ వెంకటేశ్వర్లు, డాక్టర్ దుర్గాప్రసాద్‌లకు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు

**హయత్ నగర్, సెప్టెంబర్ 25 ( జనం సాక్షి)**
లకిడికాపూల్ లోని బిర్లా ప్లాంటోరియం, భాస్కర ఆడిటోరియం లో శారదా ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యం లో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల 2025 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మన్ ప్రొఫెసర్ ఎటికాల పూరుషోత్తం, ఎం.ఎల్.సి మల్కా కొమరయ్య ఈ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ వేడుకలో హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి సీనియర్ సైకాలజిస్ట్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎన్. వెంకటేశ్వర్లు, లైబ్రేరియన్ డాక్టర్ ఆనందం దుర్గాప్రసాద్‌లు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లను అందుకున్నారు. వెంకటేశ్వర్లు మానసిక ఆరోగ్యం, విద్య, సామాజిక సేవ, యోగా రంగాలలో చేసిన విశిష్ట కృషికి గాను సత్కరించబడ్డారు. దుర్గాప్రసాద్ గ్రంథాలయ సమాచార సేవ, డిజిటల్ లైబ్రరీ, కెరీర్ గైడెన్స్, విద్యార్థుల సహకారం, రంగాలలో చేసిన విశేష సేవలకు గాను గౌరవించబడ్డారు. ఈ సందర్భం గా తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ మోతుకురి రామచందర్, హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యాసేవారత్న నక్క శ్రీనివాస్ యాదవ్ లు వీరికి అభినందనలు తెలిపారు. ఈ అవార్డు ఉపాధ్యాయుల నిబద్ధత, సృజనాత్మకత, సమాజానికి చేసిన సేవలకు ప్రతిబింబంగా నిలిచిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి టాలీవుడ్ నటులు రఘు కరుమాంచి, పాసునూరి శ్రీనివాస్, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులు, ప్రొఫెసర్లు, తదితరులు పాల్గొన్నారు.

## వీధి దీపాలు లేక చీకట్లో కాలనీ వాసుల ఇక్కట్లు

**చీకట్లో నాలుగో వార్డు కాలనీవాసులు**

**రెండు సంవత్సరాలు గా అమర్చాని వీధి దీపాలు**



**దోమ సెప్టెంబర్ 25 జనం సాక్షి :**
దోమ మండల కేంద్రంలో 4 వార్డులో వీధి దీపాలు లేక కాలినడకన వెళ్లాలంటే భయంగా ఉందని కాలనీవాసులు వాపోతున్నారు. గత రెండు సంవత్సరాలుగా నూతన వీధి దీపాలను అమార్చకుండా పాత వాటినే బిగించి చేతులు దులిపెసుకున్నారని పలువురు మండిపడుతున్నారు. అవి పెట్టిన కొన్ని రోజుల వరకే వెలిగి అనంతరం పాడైపోయా యి. వాటి స్థానంలో కొత్త బల్బులను అమర్చమని రెండు సంవత్సరాలుగా అడుగుతున్న ఏమాత్రం పట్టించుకోవడం లేదని కాలనీవాసులు వాపోతున్నారు. వర్షాకాలం రావడంతో చీకటి సమయంలో విషపూరితమైన పురుగులు పాములు ఉంటాయని చీకటి సమయంలో ఏం జరుగుతు ందని కాలనీవాసులు భయపడుతున్నారు. కావున అధికా రులు ఇకనైనా దయ తలచి కొత్త వీధి దీపాలను అమర్చాలని కాలనీవాసులు కోరుతున్నారు.



## పంట నమోదు ఈ నెల 30తేది లోపు చేసుకోవాలి

**శంకర్ పల్లి సెప్టెంబర్ 25 (జనం సాక్షి) :**
వానా కాలం సాగు చేసిన పంటల వివరాలు ఈ నెల 30తేదీ లోపు నమోదు చేయించుకోవాలని మహాలింగాపూర్ క్లస్టర్ ఏఈఓ మోహినుద్దీన్ తెలిపారు.శంకర్ పల్లి మండలం మహాలింగాపురం గ్రామ పరిధిలోని పలు గ్రామాలకు చెందిన రైతులు తాము వానాకాలం పంటలు సాగుచేసిన వివరాలు క్లస్టర్ కార్యాలయంలో నమోదు చేసుకోవాలని సూచించారు. వానాకాలం సీజన్లో సాగు చేసే వరి, పత్తి, కంది,మొక్కజొన్న ఇతర కూరగాయ పంటలు ఏ సర్వే నంబర్లో ఏ కూరగాయ పంటలు సాగు చేశారు వివరాలు నమోదు చేయించుకోవాలని సూచించారు.ప్రస్తుతం వివరాలు నమోదు చేయనట్లయితే పంటలు అమ్ముకునే సమయంలో ఇబ్బందులు పడతారని సూచించారు.పట్టాదార్ పాస్ పుస్తకం,మరియు ఆధార్ కార్డు తీసుకుని వచ్చి పంట వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు.

# మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అరెస్ట్

**బొంరాస్ పేట,దుద్యాల మండలాల్లో ముఖ్య నాయకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు**



లోపలి పేజిలో



# స్వచ్ఛతా హి సేవ

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 25(జనంసాక్షి) : ఎంజి పార్క్‌లో జరిగిన "స్వచ్ఛత హి సేవ 2025" ప్రచారంలో భాగంగా గురువారం ఎక్ దిన్ ఎక్ ఘంటా ఎక్ సాత్ కార్యక్రమంను కమిషనర్ ప్రదీప్ కుమార్ హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జితేందర్, వాకర్లు పార్క్‌లోని కొన్ని సమస్యలుగా, టాయిలెట్ల ఆవశ్యకతను కోసం కమిషనర్ తో చర్చించారు. దీనికి వెంటనే పని ప్రారంభిస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం ఆల్ కాలనీస్ ఫెడరేషన్ అధ్యక్షుడు వంశీ, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి టౌన్‌షిప్ నివాసితులు కలిసి స్వచ్ఛత పరిసరాల పరిశుభ్రత పై ప్రతిజ్ఞ చేసి అవగాహన కల్పించారు.



లోపలి పేజిలో

## అందరి కడుపు నింపే రైతు పస్తులుండి మరీ యూరియా కోసం వేచి చూడాల్సిన పరిస్థితి

- రంగారెడ్డి జిల్లా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కొంతం మాధవరెడ్డి
- రైతు సంఘం ఆధ్వర్యంలో యాచారంలో ధర్నా
- తహసీల్దార్ అయ్యప్ప ఎంపీడీఓ రాధారాణి లకు వినతిపత్రం అందజేత

## అమ్మవారి ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్ సెప్టెంబర్ 25 (జనంసాక్షి):**అమ్మవారి ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం ఉప్పల్ డివిజన్ లో అమ్మవారి మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు.

## యాచారంలో దీన్ దయాల్ ఉపాధ్యాయ దినోత్సవం



**యాచారం,సెప్టెంబర్ 25, (జనంసాక్షి):** దిన్ దయాల్ ఉపాధ్యాయ దినోత్సవం సందర్బంగా యాచారం మండల కేంద్రం లో బిజెపి అధ్యక్షులు జరుపల విజయ్ నాయక్ అధ్యక్షతన జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా పాల్గొన్న కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్రిపల్లి అంజయ్య యాదవ్ హాజరై మాట్లాడుతూ.. మహాత్ముని ఆలోచనలు అతను ఆవలంభించిన సిద్ధాంతాల వల్లనే భారతీయ జనతా పార్టీ ఈ స్థాయిలో ఉందని నరేంద్ర మోడీ కూడా అతను చెప్పిన సిద్ధాంతాలు ఆవలంబిస్తూ ముందుకు వెళ్తున్నారని అన్నారు. కార్యక్రమానికి బిజెపి సీనియర్ నాయకులు విశ్రాంత ఉపాధ్యాయులు విష్ణు మూర్తి పంతులు,జిల్లా కార్యదర్శి రాజు, సేవ పక్వాడ జిల్లా కో కన్వినర్ మధుకర్ రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు గోగికర్ రమేష్, బిజెపి మాజి అధ్యక్షులు తాంఢ్ర రవీందర్, మాజి సర్పంచ్ రాయకంటి విజయ్ కుమార్,దేవరకొండ ఈశ్వర్, సంతోష్ గుప్త, మాజి ఉపసర్పంచ్ పల్లపు నరేష్, పత్తి రాజు, గడ్డం దయాకర్, కొండాపురం నాగరాజు, సంగేమ్ శ్రీనాథ్, కుంచారం సందీప్ రెడ్డి, కాలే శ్రీశైలం, కుంటి మల్లేష్, గంగల శ్రీశైలం,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దీనదయాళ్ ఉపాధ్యాయ జయంతి

**చేవెళ్ల, సెప్టెంబర్ 25 (జనంసాక్షి):** దీనదయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా చేవెళ్ల బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా చేవెళ్ల పట్టణ కేంద్రం లో దీనదయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ఆవరణలోనీ పుష్కరిణి (గుండం) దగ్గర మండల బీజేపీ నాయకులతో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కుంచం శ్రీనివాస్, డా.వైభవ్ రెడ్డి, వెంకట్ రామ్ రెడ్డి, కృష్ణ, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బాలయ్య, ప్రవీణ్ రెడ్డి, శ్రీనివాస్, చంద్రశేఖర్ రెడ్డి, మధుకర్ రెడ్డి, కృష్ణ మోహన్, బీరప్ప, శ్రీపతి, శ్రీనివాస్, యధయ్య, కరుణాకర్, మహేశ్వర్ రెడ్డి, నరేష్, బాలరాజ్, కృష్ణ రెడ్డి, మహేందర్, నాగరాజు, పాగా వెంకటేష్, మిట్టు సంజీవని రెడ్డి, రవి, జయసింహ రెడ్డి, పవన్ హర్షిత్ రాము విష్ణు శేఖర్ రెడ్డి, నవీన్, మిట్టు రఘునాథ్ రెడ్డి, సాయిచంద్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



# చందానగర్‌లో సమస్యలను పరిష్కరించండి

- పిఏసి చైర్మన్ అరికెపూడి




**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 25 (జనంసాక్షి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ సర్కిల్ పరిధిలో నెలకొన్న దీర్ఘకాలిక పెండింగ్ సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని, ఇందుకోసం మున్సిపల్ అధికారులు అంతా ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగాలని రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. ఈ మేరకు చందానగర్ సర్కిల్ కార్యాలయంలో వివిధ విభాగాల అధికారులతో కలిసి గురువారం ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చందానగర్ సర్కిల్ పరిధిలోని చందానగర్, మాదాపూర్, హఫీజ్పేట్, మియాపూర్ తదితర డివిజన్ల పరిధిలో నెలకొన్న సమస్యలు, దీర్ఘకాలిక పెండింగ్ పనుల విషయంలో సర్కిల్ ఉప కమిషనర్ శశిరేఖ ను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇందులో భాగంగా చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ తమ డివిజన్ పరిధిలో రోడ్లు, భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్ సంబంధ సమస్యలు కొన్ని అపరిష్కృతంగా ఉన్నాయని పిఏసి చైర్మన్ అరికెపూడి దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం గాంధీ మాట్లాడుతూ సర్కిల్ పరిధిలోని ప్రతి డివిజన్లో నెలకొన్న సమస్యలను ప్రాంతాలవారీగా గుర్తించి ప్రాధాన్యత క్రమంలో వాటిని పూర్తి చేయాలని తెలిపారు. ఆయా డివిజన్లలో చేపడుతున్న అభివృద్ధి పనులకు తగిన ప్రణాళికలను సిద్ధం చేసుకుని అందుకు అనుగుణంగా నిధులను మంజూరు చేయాలని, అవసరమైతే ఆదా విభాగాల ఉన్నతాధికారులకు సమాచారాన్ని అందించి అదనపునిధులను మంజూరు చేయించుకోవాలని ఉప కమిషనర్ శశిరేఖకు సూచించారు. స్థానిక ఎమ్మెల్యేగా, రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్గా తాను కూడా అవసరమైతే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి నియోజకవర్గానికి అవసరమైన అదనపు నిధుల మంజూరు విషయంలో ప్రత్యేక చొరవను ప్రదర్శించి ప్రత్యేక నిధులను మంజూరు చేయిస్తానని భరోసాను వ్యక్తం చేశారు. అభివృద్ధి పనుల విషయంలో తాత్సారం వద్దని, ప్రజలు ఇబ్బంది పడుతుంటే అధికారులుగా మీరు, పాలకులుగా మేము చూస్తూ కూర్చోవడం సరికాదని, ప్రభుత్వం పని చేస్తున్నదే ప్రజల సంక్షేమం కోసమని అరికపూడి పునరుద్ఘాటించారు. రోడ్ల మరమ్మత్తులు, రక్షిత మంచినీటి సరఫరా, విద్యుత్ దీపాలు, చెరువుల సుందరీ కరణ, శానిటేషన్ విభాగాలపై ఆయా విభాగాల అధికారులు ప్రత్యేక దృష్టిని సారించి నియోజకవర్గ అభివృద్ధికి కలిసి ముందుకు సాగాల్సిన అవసరాన్ని ఆయన ఎత్తి చూపారు. ఈ మధ్యకాలంలో వర్షాలు విపరీతంగా కురుస్తున్నందున అధికారులంతా అప్రమత్తతతో వ్యవహరించాలని, డిఆర్ఎఫ్, ప్రత్యేక మాన్సూన్ బృందాలను ఎప్పటికప్పుడు సిద్ధంగా ఉంచుకోవాలని, మౌలిక సదుపాయాల కల్పన విషయంలో అధికారులు నిర్లక్ష్య ధోరణిని కనబర చవద్దని ఈ సందర్భంగా అరికెపూడి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం ఈఈ ఇందిరాబాయి, డిఈ లు శ్రీదేవి, దుర్గాప్రసాద్, ఏఇ లు సంతోష్ రెడ్డి, ఏసిపి నాగిరెడ్డి, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# మైలార్ దేవ్ పల్లి డివిజన్ బాబుల్ రెడ్డి నగర్‌లో నీటికి కటకట

- అర కొరక నీటి సరఫరాతో ప్రజలు ఇబ్బందులు
- నూతన పైప్ లైన్ కనెక్షన్ ఇవ్వకపోవడంతో
- సమస్య మరింత తీవ్రం
- పట్టింపు లేకుండా వ్యవహరిస్తున్న అధికారులు



**రాజేంద్రనగర్, సెప్టెంబర్25 (జనంసాక్షి):** రాజేంద్రనగర్ మండలం మైలర్దేవ్ పల్లి,బాబుల్ రెడ్డి నగర్ లో మంచినీటి సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.గత 2 నెలలుగా ఇక్కడి కాలనీ వాసులు మంచినీటి సమస్యపై సతమతమవుతున్నారు. ఎతైన ప్రాంతం లో నివాసం ఉంటున్న కొన్ని ఇళ్ల కు పూర్తిగా అందని మంచి నీటి సరఫరా, మరికొన్ని ఇళ్లకు పైప్ లైన్లు వేసిన కొత్త కనెక్షన్లు ఇవ్వకపోవడంతో పైప్ లైన్లు శిథిలావస్థకు చేరుకున్నాయి. ఉన్న, పాత కనెక్షన్‌లో ప్రెషర్ తో గుక్కడు మంచినీళ్లు కూడా అందక గొంతెండుతుందని, చిన్నారులు, వృద్ధులు, మహిళలు సుమారు 150 మంది కుటుంబాలు మంచి నీరు లేక పండుగ సమయంలో నీటి సమస్యతో నరకయాతన పడుతున్నామని కాలనీవాసులు వాపోతున్నారు. గత రెండు నెలలుగా జలమండలి జనరల్ మేనేజర్ అధికారిని లక్ష్మికి విన్నవించిన ఫలితం లేదని, సమస్యలు పరిష్కరించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మంచినీటి సమస్యను తీర్చాలనిలేనిచో జలమండలి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్తామని తెలిపారు.

## దుద్యాల గేటు సమీపంలో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అరెస్ట్

- బొంరాస్ పేట,దుద్యాల మండలాల్లో ముఖ్య నాయకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు



**బొంరాస్ పేట, సెప్టెంబర్ 25 (జనంసాక్షి):** కొడంగల్ పట్టణంలో దర్గా, కబ్రిస్తాన్ తొలగింపుపై గురువారం నిరసన తెలిపేందుకు వెళతారనే ముందస్తు సమాచారం తో బోంరాస్ పేట,దుద్యాల మండలాల్లోని బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి అదుపులోకి తీసుకొని స్టేషన్ తరలించారు. కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి కోస్గి నుండి కొడంగల్ బయలుదేరి వెళుతుండగా దుద్యాల గేటు సమీపంలో పోలీసులు ఆయనను అరెస్టు చేసి దోమ పోలీస్ స్టేషన్ కు తరలించారు.దోమ పోలీస్ స్టేషన్‌లో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అరెస్టుపై నిరసన కార్యక్ర మం చేపట్టారు.అనంతరం పోలీసులు పరిగి పోలీస్ స్టేషన్‌కు నరేందర్ రెడ్డిని తరలించేందుకు ప్రయత్నించగా అక్కడికి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు చేరుకు న్నారనే సమాచారంతో చంగోముల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు .ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ జడ్పిటిసి కోట్ల మహి పాల్,చాంద్ పాషా,నరేష్ గౌడ్,లగచర్ల సురేష్ రాజ్,,రమణ రెడ్డి, సుదర్శన్ రెడ్డి ఉన్నారు.

## చలో కొండాయపల్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహిష్కరణ విజయవంతం చేద్దాం



**దోమ సెప్టెంబర్ 25 (జనంసాక్షి):** ఈరోజు చౌడపూర్ మండల కేంద్రం లో కొండాయిపల్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ అంబేద్కర్ యువజ నసంఘాలు మరియు ఎమ్మార్పీఎస్ చౌడపూర్ కేంద్రంలో వాలు పోస్టర్ రిలీజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏసిఎఫ్ వ్యవ స్థాపక అధ్యక్షులు, తుప్పల అశోక్ , తెలంగాణ పంచాయతీ రాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందిపాల్ వెంకట్, ఉద్యోగ సంఘాల తాలూకా అధ్యక్షు లు దాసరి కరుణాకర్, చౌడాపూర్ మండలం అంబేద్కర్ సంఘాల అధ్యక్షులు పరిగి అశోక్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్, చౌడాపూర్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మొగులయ్య, తాలూకా అంబేద్కర్ సంఘాల నాయకులు సురేష్, మండలం అంబేద్కర్ సంఘాల ప్రధాన కార్యదర్శి కోస్గి కుమార్, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు మఠం రాజశేఖ ర్, అంబేద్కర్ మండల నాయకులు మాజీ సర్పంచ్ చెన్నయ్య, మంది పాల్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మొగులయ్య, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కావాలి గోపాల్, దండు నరేష్, హనుమంతు, పరిగి రాములు, యువ నాయ కులు గోరుపల్లి సత్తయ్య, చౌడపూర్ గ్రామ కమిటీ అంబేద్కర్ సంఘం ఉపా ధ్యక్షులు భరత్ కుమార్, యువజన సంఘాల నాయకులు ప్రభు, శివకుమా ర్, బన్నీ, నర్సింలు, కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## స్వచ్ఛతపై ప్రజలకు అవగాహన కల్పించాలి

- పిఏసిఎస్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి



**మోమిన్ పేట సెప్టెంబర్ 25 (జనంసాక్షి):** స్వచ్ఛతపై ప్రజలకు అవగాహన కల్పించాలి మోమిన్ పెట్ పిఏసిఎస్ చైర్మన్ బండ విష్ణువర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారము మోమిన్ పేట్ మండల పరిధిలోని టేకులపల్లి గ్రామంలో ని రైతు వేదికలో స్వచ్ఛతపై ప్రజలకు ప్రతిజ్ఞ చేయించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు స్వచ్ఛ తెలంగాణ ధ్యేయంగా గ్రామ ప్రగతి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, స్వచ్ఛతపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామాలలో స్వచ్ఛత అనే కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతీ ఒక్కరు బాగస్వాములు కావాలన్నారు. గ్రామ ప్రగతి ద్వారా టేకులపల్లి గ్రామాన్ని వందశాతం స్వచ్ఛతను సాధించాల న్నారు. తడి, పొడి, హానికరమైన చెత్తను విభజించి చెత్త సేకరణ వాహనాలకు అందించాలన్నారు. ఎవరైనా చెత్తను బయట వేస్తే జరిమానా విధిస్తామన్నారు. గ్రామాల్లో యువత ముందుకు వచ్చి మరి ఎన్నో స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. గ్రామాల్లో ఎప్పటికప్పుడు రోడ్లు మురుగు కాలువలు మంచినీటి ట్యాంకుల వద్ద బ్లీచింగ్ పౌడర్ చల్లి ఎప్పటికప్పుడు శుభ్రపర చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మాధవి. కారోబార్ నరసింహులు. అంగన్వాడి ఆశ వర్కర్లు. పంచాయితీ సిబ్బంది గ్రామస్తులు. పాల్గొన్నారు.

## బీజేపీ తోనే.... అభివృద్ధి సంక్షేమం

- పట్టణంలో బీజేపీ నాయకుల సహపంక్తి భోజనాలు.



**తాండూరు సెప్టెంబర్ 25(జనంసాక్షి):** భారతీయ జనతా పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ప్రధాని మోడి జయంతి ఉత్సవాలతో పాటు దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతిని పట్టణంలో ఘనంగా జరుపుకున్నారు.ఇందులో భాగంగా బీజేపీ జిల్లా కార్యదర్శి జుంటుపల్లి వెంకటేష్ ఆధ్వర్యంలో తాండూరు పట్టణంలోని 19వ వార్డు సీతారాంపేట్ లో ఏర్పాటు చేసిన ఉత్సవాలకు జిల్లా అధ్యక్షులు డా. రాజశేఖర్ రెడ్డి, జిల్లా ఎన్నికల కన్వీనర్ బాలేశ్వర్ గుప్త, పలువురు సీనీయర్ నాయ కులు హాజరయ్యారు. ఈ సందర్బంగా పండిత్ దీన్ దయాల్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం 148,149 బూత్ లలో సామాజిక ప్రజలతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ప్రధాని మోడి పాలన చేస్తున్నారని అన్నారు. గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని తెలిపిన దీన్ దయాల్ ఆకాంక్షను బీజేపీ నెరవేరుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పటేల్ విజయ్ కుమార్, ఉపాధ్యక్షులు సాయిరెడ్డి, సుదర్శన్ గౌడ్, ఎస్సీ మోర్చ పట్టణ అధ్యక్షులు మ్యాతరి లాలయ్య, బూత్ అధ్యక్షులు విక్రాంత్, బోరే అంబదాస్, ప్రమోద్, బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పరిశుద్ధపట్ల ప్రజలు అవగాహన పెంపొందించుకొని తమ బాధ్యతగా తీసుకోవాలి



**నిజాంపేట్ సెప్టెంబర్25 (జనంసాక్షి):** కుతుబుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవ" కార్యక్రమంలో భాగంగా గురువారం దొమ్మర పోచంపల్లి లోని చెరువు వద్ద మాస్ క్లీనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు . ముఖ్యంగా పరిశుభ్రత పట్ల ఎవరికి వారు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని ప్రజలు పెంపొందించుకొని, చెరువులు కుంటలు వద్ద చెత్త పడవేయొద్దని, అధికారులు తెలిపారు. అలాగే సింగిల్ ప్లాస్టిక్ వాడవద్దని, అలా సింగల్ ప్లాస్టిక్ ఇస్ వాడిని వారి పైన ప్లాస్టిక్ బ్యాన్ చట్టం ప్రకారం వారి పైన చర్యలు తీసుకోబ డతాయని తెలిపారు, చెత్తను బయటపడవేయొద్దని అలా వేసిన వారిపైన సీసీటీవీ నిఘా ఉంటుందని , అలా వేసిన వారిపైన జరిమానా గాని, జైలు శిక్ష ఉంటుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ రెవెన్యూ ఆఫీసర్ ఎన్ నగేష్ బాబు , ఎన్విరామెంట్ ఇంజనీర్ పి సాత్విక్, సానిటరీ ఇన్స్పెక్టర్ సుభాష్, వార్డ్ ఆఫీసర్స్, ఆర్ పిలు, మహిళా గ్రూప్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**కాప్రా, సెప్టెంబర్ 25 (జనంసాక్షి) :** అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురా రోగ్యాలతో ఉండాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.చర్లపల్లి డివిజన్ కుషాయిగూడ పరిధిలోని శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి కాలనీ లో తులజ శ్రీ యూత్ అసోసియేషన్ ఆర్గనైజర్స్ అఖిల్, చంటి ఆధ్వర్యంలో శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారిని ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియమ నిష్టలతో, యువకులు అమ్మవారి మాలను ధరించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించడం ఆనందంగా ఉందని అభినందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మహేష్ గౌడ్, సీసీఎస్ కాలనీల అధ్యక్షులు ఎంపల్లి పద్మారెడ్డి, శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కాలనీ జనరల్ సెక్రెటరీ జె సుధాకర్, కాలనీ సభ్యులు కిరణ్, మాదేశ్, తులజ శ్రీ యూత్ అసోసియేషన్ సభ్యులు అభి, అమూల్య, ఆశిష్, వెంకటేష్, బిఆర్ఎస్ నాయకులు, భక్తులు, పాల్గొన్నారు.

## అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

- ముప్ప శ్రీనివాస్ రెడ్డి



**కాప్రా, సెప్టెంబర్ 25 (జనంసాక్షి) :** అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్ప శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం నాగారం మున్సిపల్ పరిధి అరవింద్ నగర్ కాలనీలో ఏర్పాటుచేసిన దుర్గామాత పూజలో పాల్గొని అమ్మవారి ప్రత్యేక పూజలు న నిర్వహించి అమ్మవారి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో కందాడి శ్రీనివాస్ రెడ్డి , బద్రు నాయక్ , దుర్గామాత భక్తులు, కాలనీవా సులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు పరిశీలించిన కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్



**కాప్రా, సెప్టెంబర్ 25 (జనంసాక్షి) :** అభివృద్ధి పనులను నాణ్యత ప్రమా ణాలు పాటిస్తూ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిహెచ్ఎంసి స్టాండింగ్ కౌన్సిల్ సభ్యురాలు, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ పేర్కొన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని చిన్న చర్లపల్లిలో జరుగుతున్న 450 మీటర్ల సి సి రోడ్ పనులను జిహెచ్ఎం సి డి ఈ బాలకృష్ణ , ఏఈ అభిషేక్ తో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజల అవసరాలు దృష్టిలో ఉంచుకుని ఈ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు .ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా నాణ్యతతో పనులు జరిగేలా పర్యవేక్షణ కొనసాగుతుందని తెలిపారు. ప్రతి కాలనీ అభివృద్ధి పట్ల తనకు ప్రత్యేక శ్రద్ధ ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యం తుమ్మలపల్లి గ్రామానికి చెందిన దివ్యకు ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఉద్యోగం



**మర్పల్లి సెప్టెంబర్ 25 (జనంసాక్షి):** పట్టుదలతో ఏదైనా సాధ్యమని గ్రామీణ ప్రాంత మహిళలు కూడా ఉన్నత ఉద్యోగాలు సాధించవచ్చుని ధనసిరి దివ్య నిరూపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన గ్రూప్1 ఫలితాల్లో మర్పల్లి మండలం పరిధిలోని తుమ్మలపల్లి గ్రామానికి చెందిన దనసిరి ప్రకాష్ కూతురు దివ్య ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఉద్యోగం సాధించింది. పలువురు ఆమెకు అభినందనలు తెలుపుతున్నారు. విద్యార్థు లు దివ్య ను ఆదర్శంగా తీసుకొని మంచి ఉన్నతమైన చదువును చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలి. దివ్య తల్లిదండ్రులను, మేధావులు, విద్యావేత్తలు, రాజకీయ ప్రముఖుల నుండి అభినందనలు తెలుపుతున్నారు.

## బహదురుపల్లి ఎస్సి బస్తిలో అంబెడ్కర్ భవనానికి మరమత్తులు



**నిజాంపేట్ సెప్టెంబర్ 25 (జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని బహదురుపల్లి ఎస్సి బస్తిలో అంబెడ్కర్ భవనం శిథిలమైన సందర్భంగా కిందటి వారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి తీసుకురాగా ఎస్సి కాలనీ లోని భవనాన్ని సందర్శించిన హనుమంత్ రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరలో మరమత్తులు చేయాలనీ తెలిపారు .అనంతరం బస్తిలో మౌలిక సదుపాయాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానిక కాలనీ వాసులు హనుమంత్ రెడ్డికి విన్నవించగా సానుకూలంగా స్పందించి పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు దుడ్డు నర్సింగరావు, జనరల్ సెక్రెటరీ కొమ్ము బిక్షపతి, మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగభూషణం, శ్రవణ్ కుమార్, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, కృష్ణమూర్తి రంగారావు, వేణు ,14 వ వార్డు అధ్యక్షులు దుడ్డు రాహుల్, కొమ్ము శ్రీరాములు, బైండ్ల ఈశ్వర్, బండ శ్రీనివాస్, బండ వెంకటయ్య, దుడ్డు ప్రభు కుమార్, దుడ్డు కిషన్ పాల్గొన్నారు .

## కేపిహెచ్బిలో సేవా పక్ష కార్యక్రమాలు



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 25(జనంసాక్షి):** ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా జరుగుతున్న సేవా పక్ష ఉత్సవాల్లో భాగంగా కేపిహెచ్బి డివిజన్ వసంతనగర్‌లో తల్లి పేరుతో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సేవా పక్ష కమిటీ కన్వీనర్ డా. శిరీష రెడ్డి మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ అవసరాన్ని గుర్తు చేశారు. ప్రజా ఆశీస్సులతో త్వరలో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం రాబోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గురు ప్రసాద్, తోట రమేష్, హరిత, ప్రవీణ్, గిరిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**కేశంపేటసెప్టెంబర్ 25 (జనంసాక్షి) :** మండల కేంద్రానికి చెందిన లిక్కి వెంకటయ్య బుధవారం మృతి చెందాడు. విషయాన్ని తెలుసుకున్న బిజెపి యువ నాయకులు తలసాని పవన్ కుమార్ రెడ్డి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి 3 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదప్రజలకు వరం



**కొడంగల్, సెప్టెంబర్ 25 (జనంసాక్షి):** ముఖ్యమంత్రి సహాయనిధి నుండి కోడంగల్ నియోజకవర్గ ఇంచార్జి తిరుపతి రెడ్డి,మండల అధ్యక్షులు వెంకట్రావు సహకారంతో దౌల్తాబాద్ గ్రామపంచాయితీ కి చెందిన తలారి మల్కమ్మ కు మంజూరైన ముప్పై వేల (30000) రూపాయల చెక్కును ఆమెకు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గోవింద్ రెడ్డి, వెంకటప్ప,గోపాల్ గౌడ్,జగన్ గౌడ్, సయ్యద్ పాల్గొన్నారు.పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ మనందరికీ స్ఫూర్తిదాయకం.

## బిజెపి పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం




**తాండూరు సెప్టెంబర్ 25(జనంసాక్షి):** పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ మనందరికీ స్ఫూర్తిదాయ కమని బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు నాగారం మల్లేశం పేర్కొన్నారు. గురువారం తాండూరు పట్టణంలోని నాగారం నరసింహులు అర్థి దుకాణం గంజ్ నందు భారతీయ జనతాదళ్ వ్యవస్థాపకులు అధ్యక్షులు అంత్యోదయ దివాస్ గా కూడా పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతిని ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ అంత్యోదయ వంటి ప్రగతిశీల ఆలోచనల ద్వారా భారత రాజకీయాలకు కొత్త దిశానిర్దేశం చేయడంలో దీన్‌దయాళ్ ఉపాధ్యాయ విశేష కృషి చేశారు. అభివృద్ధి సంక్షేమం సమాజంలోని చివరి వ్యక్తికి చేరినప్పుడే నిజమైన సామాజిక అభ్యున్నతి సాధ్యమని ఆయన విశ్వసించారు. భారత రాజకీయాలు, సమాజానికి పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ చేసిన కృషి మరువలేనిదన్నారు.ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్ , బసవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న మాధవన్

### జీ హాస్పటల్ వైద్యులు



**మహేశ్వరం,సెప్టెంబర్ 25 (జనంసాక్షి):** అవేర్ మాధవన్ జీ హాస్పటల్ వైద్యులు గురువారం మానవత్వం చాటుకున్నారు.మహేశ్వరం మండలం నాగారం గ్రామా నికి చెందిన తేజ పురిటి నొప్పులతో బాధపడుతూ హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ హాస్పటల్ కు వెళ్తే అక్కడి వైద్యులు నార్మల్ డెలివరీ చేయమన్ని నిరాకరించారు.సర్జరీ చేసి డెలివరీ చేస్తామన్నారు.అనంతరం అవేర్ మాధవన్ జీ హాస్పటల్ కు తేజ రావడంతో డాక్టర్లు హిమ బిందు,వినీత్,రీనా,చంద్రశేఖర్,అనూష,పేషెంట్ కు నార్మల్ డెలివరీ చేశారు.కాన్పులో ఆడబిడ్డ,మగబిడ్డకు జన్మించింది.తల్లి పిల్లలు ఆరోగ్యంగా ఉన్నారు.

## బతుకమ్మ సంబరాలు



**మొయినాబాద్ సెప్టెంబర్ 25 (జనంసాక్షి):** బహుజన బతుకమ్మ ఉత్సవమే కాదు చాటుదామని రాజేందర్ నగర్ బండ్లగూడ జాగిర్ మున్సిపల్ పరిధిలోని గురువారం నాడు ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న భారతి మాట్లా డుతూ ఈ సందర్భంగా అధిక సంఖ్యలో పాల్గొన్నందుకు బతుకమ్మ సంబరాలు చేసుకున్ సూచించారు , మహిళలు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గ్రూప్ 1 ఉద్యోగాన్ని సాధించిన జయకృష్ణ ప్రసాద్



**మహేశ్వరం,సెప్టెంబర్ 25(జనంసాక్షి):** మహేశ్వరం మండలం తుమ్మలూరు గ్రామానికి గడ్డమీది జయకృష్ణ ప్రసాద్ రాష్ట్ర స్థాయి గ్రూప్ 1 ఫలితాలలో 378 ర్యాంకు సాధించి ఏటీవో అధికారిగా ఎంపికయ్యారు.జయకృష్ణ ప్రసాద్ 10 వ తంగతి వరకు ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నాడు.గ్రూప్ 1 ఉద్యోగం సాధించడంతో గ్రామస్థులు హార్షం వ్యక్తం చేశారు. చదువుకోవాలనే తపన ఉంటే పేదరికం అడ్డు రాదన్నారు.

# అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలి

- దుర్గామాత దర్శించుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకురి ప్రభాకర్ రెడ్డి
- కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి డి.మోహన్ రెడ్డి



**తలకొండపల్లి సెప్టెంబర్ 25(జనంసాక్షి):** దుర్గామాత అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి అన్నారు.తలకొండపల్లి మండల కేంద్రంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం డోకూరు ప్రభాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు నాయకులను శాలువాతో సన్మానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో దేవి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయని,అమ్మ వారి చల్లని చూపు మండల ప్రజాలందరిపై ఉండాలని అన్నారు.గ్రామదేవతలను పూజించడం,ఆరాధించడం మన హిందూ సంస్కృతి సాంప్రదాయమని అన్నారు.అన్ని వర్గాల ప్రజలు తమ ఇష్ట దైవాన్ని ఆరాధించాలని,నేటి తరం యువత హిందూ సంస్కృతి సంప్రదాయాలను అనుసరిస్తూ ధర్మాన్ని కాపాడుకోవాలని ఆకాంక్షించారు. నిర్వాహకులు ఏర్పాటుచేసిన భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ అంజయ్య గుప్తా,కాంగ్రెస్ నాయకులు ఆవంచ నరసింహారెడ్డి,నాయకులు రేణురెడ్డి,యాదయ్య,చెన్నకేశవులు,పుట్ట పాండు,మీసేవ మల్లేష్,రాజేందర్ నాయక్,శివకుమార్ గౌడ్,బొల్లా యాదిగిరి,శేఖర్,ప్రవీణ్ రెడ్డి,పవన్,తదితరులు పాల్గొన్నారు.

# చర్లపల్లి రైల్వే టెర్మినల్‌కు తగిన రవాణా సౌకర్యాలు కల్పించాలి


- సిపిఎం జిల్లా కార్యదర్శి పి.సత్యం




**కాప్రా, సెప్టెంబర్ 25 (జనంసాక్షి):** చర్లపల్లి రైల్వే టెర్మినల్‌కు తగిన రవాణా సౌకర్యాలు కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.సత్యం డిమాండ్ చేశారు. గురువారం మేడ్చల్ జిల్లా చర్లపల్లి రైల్వే స్టేషన్ టెర్మినల్ వద్ద సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం,పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు జి.శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మేడ్చల్ జిల్లా సిపిఎం కార్యదర్శి పి.సత్యం పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 480 కోట్ల వ్యయంతో నిర్మించిన చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను ప్రధాని జనవరిలో ప్రారంభించారని గుర్తుచేశారు. అయితే ఇప్పటికీ ఆ టెర్మినల్‌కు తగిన రహదారి కనెక్టివిటీ, ప్రజా రవాణా సౌకర్యాలు లేని కారణంగా ప్రయాణికులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. రైలు టికెట్ ధర కంటే స్టేషన్‌కి చేరుకునే ఖర్చు ఎక్కువ అవుతోంది అని ఎద్దేవా చేశారు. చర్లపల్లి రైల్వే స్టేషన్ నుండి పలక్‌నామా, లింగంపల్లి, కాచిగూడ, సికింద్రాబాద్, మేడ్చల్ ప్రాంతాలకు ఎంఎంటీఎస్ రైళ్లు నడిపేలా వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఘట్కేసర్, లింగంపల్లి నుండి ఒక్కో ట్రిప్ మాత్రమే నడపడం, ప్రజా రవాణా డొల్లతనానికి నిదర్శనమని అన్నారు. ఎంఎంటీఎస్ రాకపోకలకు ఉన్న సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని రైల్వే అధికారులను కోరారు. అలాగే, ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచాలని, రైలు స్టేషన్ సమయాలకు సరిపడేలా ఆర్ టి సి బస్సులను నడపాలని డిమాండ్ చేశారు. మెట్రో రైలు విస్తరణ పనులు కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు త్వరగా ప్రారంభించాలని ఆయన అన్నారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్ కనెక్టివిటీ మెరుగుపడేందుకు రహదారి విస్తరణ అత్యవసరమని ఆయన సూచించారు. అనంతరం రైల్వే అధికారులకు సిపిఎం పార్టీ బృందం వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఎం.శంకర్, ఎన్.సబితా, సీనియర్ నాయకులు జి.యాదగిరి రావు, శ్రీమన్నారాయణ, సోమయ్యచారి, శరత్, పి.గణేష్, సఫియా సుల్తానా, దుర్గయ్య, జీవీరావు, సిహెచ్.లీలావతి, బి.నరసింగరావు, డి.ప్రభాకర్, సిహెచ్.అశోక్, మణికంఠ, టి.నరసింహ, ఆదామ్, రవీందర్ రెడ్డి తదితర పార్టీ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# చిలుకూరు బాలాజీని దర్శించుకున్న సంగీత దర్శకుడు గౌర హరి

- మిరై సినిమా విజయానంతరం సంగీత దర్శకుడు గౌర హరి



**మొయినాబాద్ సెప్టెంబర్ 25 (జనంసాక్షి):** తెలుగు సినీ పరిశ్రమలో సంచలన విజయం సాధించిన మిరై చిత్రానికి సంగీతం అందించిన ప్రముఖ సంగీత దర్శకుడు గౌర హరి ఈ రోజు చిలుకూరు బాలాజీ దేవాలయాన్ని సందర్శిం చారు. మిరాయి చిత్రం యూనిట్ తరపున దర్శకుడు కార్తీక్ నిర్మాత విశ్వప్ర సాద్ , తారాగణం తరపున చిలుకూరు బాలాజీ కి కృతజ్ఞతలు తెలపడానికి వచ్చే సాను అన్నారు. మిరై చిత్రం ప్రేక్షకుల మనసులను గెలుచుకోవడమే కాకుండా విమర్శకుల ప్రశంసలు కూడా పొందింది. ముఖ్యంగా గౌర హరి స్వరపరిచిన పాటలు ఇప్పటికే యువత హృదయాలను తాకుతున్నాయి. చిలుకూరులో ఆయన ప్రార్థనలు చేసిన ఈ సందర్భంలో ఆయన వ్యక్తిగతంగా ఎంతో భావోద్వే గంతో కనిపించారు. మిరై నా కెరీర్‌లో ఒక ప్రత్యేకమైన ప్రాజెక్ట్. ప్రేక్షకులు చూపిస్తున్న ప్రేమ, ఆదరణ నాకు అత్యంత ఆనందాన్ని కలిగిస్తోంది," అని గౌర హరి అన్నారు. "ఈ విజయం నాకు ఓ ఆశీర్వాదంగా అనిపిస్తోంది. అందుకే ఆ బాలాజీకి కృతజ్ఞతలు చెప్పడానికి ఇక్కడికి వచ్చాను. సాంప్రదాయ వస్త్రధార ణలో ఆలయాన్ని దర్శించిన గౌర హరి వినయంగా, ఆధ్యాత్మికమైన మూడ్‌లో కనిపించారు.దర్శకుడు కార్తీక్ జీ దర్శకత్వంలో, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై నిర్మితమైన మిరై సినిమా ఈ ఏడాది అత్యంత విజయవంతమైన చిత్రాలలో ఒకటిగా నిలిచింది. గౌర హరి సంగీతం ఈ విజయానికి ప్రాణం కావడం విశేషం. సినిమా పాటలు ఇప్పటికీ మ్యూజిక్ ఛార్ట్స్‌ను దుమ్ములేపుతున్నాయి.సినిమా విజయాన్ని ఆస్వాదిస్తున్న ఈ సమయంలో, గౌర హరి చిలుకూరు ఆలయాన్ని సందర్శించడం సినీ పరిశ్రమ, సంస్కృతి మరియు ఆధ్యాత్మికత మధ్య ఉన్న అనుబంధాన్ని గుర్తు చేస్తోంది. కృతజ్ఞతలు చెప్పడానికి ఇక్కడికి వచ్చాను. సాంప్రదాయ వస్త్రధారణలో ఆలయాన్ని దర్శించిన గౌర హరి వినయంగా, ఆధ్యాత్మికమైన మూడ్‌లో కనిపించారు.దర్శకుడు కార్తీక్ జీ దర్శకత్వంలో, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై నిర్మితమైన మిరై సినిమా ఈ ఏడాది అత్యంత విజయవంతమైన చిత్రాలలో ఒకటిగా నిలిచింది. గౌర హరి సంగీతం ఈ విజయానికి ప్రాణం కావడం విశేషం. సినిమా పాటలు ఇప్పటికీ మ్యూజిక్ ఛార్ట్స్‌ను దుమ్ములేపుతున్నాయి.సినిమా విజయాన్ని ఆస్వాదిస్తున్న ఈ సమయంలో, గౌర హరి చిలుకూరు ఆలయాన్ని సందర్శించడం సినీ పరిశ్రమ, సంస్కృతి మరియు ఆధ్యాత్మికత మధ్య ఉన్న అనుబంధాన్ని గుర్తు చేస్తోంది.

# తెలంగాణ గ్రామీణ బ్యాంకు 50 సంవత్సరాల స్వర్ణోత్సవ వేడుకలు

**హైదరాబాద్ (జనంసాక్షి) :** భారతదేశంలో ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, తెలంగాణ గ్రామీణ బ్యాంకు (టీజీబీ) తన స్వర్ణోత్సవ వేడుకలను వరుస కార్యక్రమాలతో ప్రారంభించింది. తెలంగాణ గ్రామీణ బ్యాంకు చైర్మన్ ప్రతాప రెడ్డి, నల్లకుంటలోని బ్యాంకు ప్రధాన కార్యాలయంలో రక్తదాన శిబిరం, ఉచిత కంటి పరీక్షా శిబిరం, "స్వచ్ఛతా హీ సేవ" కార్యకలాపాలు మరియు బతుకమ్మ ఉత్సవాలు వంటి కార్యక్రమాలతో వేడుకలను ప్రారంభించారు. తన ప్రసంగంలో, బ్యాంక్ 17 ప్రాంతీయ కార్యాలయాలు మరియు ప్రధాన కార్యాలయంలో తెలంగాణ అంతటా నిర్వహించబడుతున్న వివిధ కార్యక్రమాలలో సిబ్బంది, కస్టమర్లు చురుకుగా పాల్గొనాలని చైర్మన్ ప్రోత్సహించారు. రక్తదానం ప్రాముఖ్యతను ఆయన నొక్కిచెప్పారు, ఒకే దానం మూడు ప్రాణాలను కాపాడుతుందని ఆయన నొక్కి చెప్పారు. తెలంగాణ గ్రామీణ బ్యాంక్ తన కస్టమర్లకు సేవ చేయడానికి కట్టుబడి ఉందని, స్థిర డిపాజిట్లపై అత్యధిక వడ్డీ రేట్లు, గృహ రుణాలపై అతి తక్కువ వడ్డీ రేట్లను అందిస్తుందని, తద్వారా తెలంగాణ ప్రజలకు బ్యాంకింగ్ మరింత ప్రయోజనకరంగా, అందుబాటులో ఉంటుందని ఆయన పేర్కొన్నారు. భారత ప్రభుత్వ చొరవలో భాగంగా, సుందరయ్య పార్క్‌లో జరిగిన "స్వచ్ఛతా హీ సేవ" కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది కూడా పాల్గొన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ (రక్తదానం), డాక్టర్ అగర్వాల్స్ ఐ హాస్పిటల్, వాసన్ ఐ కేర్ (ఉచిత కంటి తనిఖీ) సహకారంతో ఆరోగ్య, సంక్షేమ శిబిరాలు నిర్వహించబడ్డాయి.







# ఇంటర్ కాలేజ్‌లకు కూడా 10రోజులు సెలవులు ఇవ్వాలి

## టీపీటీఎల్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఏ.విజయ్ కుమార్



**హైదరాబాద్ (జనంసాక్షి) :** ఇంటర్మీడియట్ కాలేజీ లకు కూడా స్కూల్స్ కి ఇచ్చినట్లు 10రోజులకు పైగా సెలవులు ఇవ్వాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ ఫెడరేషన్ (టీపీటీఎల్ఎఫ్) రాష్ట్ర కమిటీ ఇంటర్మీడియట్ బోర్డు సెక్రటరీ కి మెమొరాండం అందించింది. టీపీటీఎల్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఏ. విజయ్ కుమార్, ఉపాధ్యక్షులు కె.విజయ్, డీవైఎఫ్ఐ హైదరాబాద్ ఉపాధ్యక్షులు రాజన్న మెమొరాండం ఇచ్చిన వారిలో ఉన్నారు. మెమొరాండం ఇచ్చిన అనంతరం టీపీటీఎల్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఏ విజయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణలో దసరా పండగ అత్యంత ప్రతిష్టాత్మకమైన పండగ. అలాగే బతుకమ్మ సంబరాలు కూడా తొమ్మిది రోజులు ప్రజలు ఘనంగా జరుపుకుంటారు. దీన్ని దృష్టిలో ఉంచుకొనే పాఠశాలలకుదాదాపు 15రోజుల వరకు సెలవులు ప్రకటిస్తుంది. చదువులే కాదు ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా జీవితంలో భాగంగా ఉంటాయి. మానవ వికాసానికి తోడ్పాటునిస్తాయి. కావున ఇంటర్ విద్యార్థులకు, టీచర్స్ కి కూడా 10రోజులకు పైగా సెలవులు ప్రకటించాలని టీపీటీఎల్ఎఫ్ డిమాండ్ చేస్తున్నామని అన్నారు. కావున ఇంటర్మీడియట్ బోర్డు చొరవ చూపి ప్రభుత్వంతో సంప్రదించి కచ్చితంగా పది రోజుల సెలవులు ఇవ్వాలని కోరగా.. సెక్రటరీ పరిశీలిస్తామన్నారని తెలిపారు.

## జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**ఖమ్మం (జనం సాక్షి) :** జిల్లా కేంద్ర సహకార బ్యాంక్, ఖమ్మం ప్రధాన కార్యాలయం నందు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షులు దొండపాటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం నగర మేయర్ పునుకోలు నీరజ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ మహిళా ఉద్యోగులు బతుకమ్మను వివిధ రకాల పూలతో అమర్చి ప్రత్యేక పూజలు నిర్వహించి బతుకమ్మ ఆటపాటలతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సీఈవో వి.ఎన్. ఆదిత్య గబ్యాంకు ఉన్నతాధికారులు, మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# వరల్డ్ సైంటిస్ట్స్ ర్యాంకింగ్స్‌లో ఎల్‌వీపీఈఐ పరిశోధకులు

**హైదరాబాద్, సెప్టెంబర్ 25 (జనంసాక్షి) :** ఇటీవల విడుదలైన ప్రతిష్టాత్మక 2025 స్టాన్‌ఫోర్డ్/ఎల్సెవియర్ టాప్ 2% సైంటిస్ట్స్ జాబితా, ప్రామాణిక సైటేషన్ మెట్రిక్స్ ఆధారంగా ప్రపంచవ్యాప్తంగా అత్యుత్తమ పనితీరు కనబరిచిన పరిశోధకులను గుర్తిస్తుంది. ఎల్ వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ (ఎల్వీపీఈఐ) మరోసారి నేత్ర వైద్య పరిశోధనలో తన ప్రపంచ నాయకత్వాన్ని ప్రదర్శించింది – ఏడుగురు ఎల్వీపీఈఐ అనుబంధ క్లినిషియన్ – శాస్త్రవేత్తలు జీవితకాల ర్యాంకింగ్స్‌లో మరియు 15 మంది 2025 వార్షిక ర్యాంకింగ్స్ లో చోటు దక్కించుకున్నారు.

ఈ జాబితా ప్రకారం, ఎల్‌విపిఇఐ వ్యవస్థాపక అధ్యక్షులు డా గుళ్ళపల్లి ఎన్ రావుగారు, భారతదేశంలో నేత్రవైద్య రంగంలో జీవితకాల ర్యాంకింగ్‌లో రెండవ స్థానంలో నిలిచారు. ఆయన జీవితకాల పరిశోధనా ప్రభావంతో పాటు, 2024 సంవత్సరానికి గానూ ఆయన కనబరిచిన వార్షిక పనితీరు ఆధారంగా ఈ గుర్తింపు లభించింది. తద్వారా భారతదేశంలో అత్యంత ప్రముఖ నేత్రవైద్య శాస్త్రవేత్తగా ఆయన స్థానం మరింత బలోపేతమయ్యింది.

స్టాన్‌ఫోర్డ్/ఎల్సెవియర్ ర్యాంకింగ్స్ ప్రపంచవ్యాప్తంగా రెండు శాతం అగ్రశ్రేణి శాస్త్రవేత్తలను తమ జీవితకాల కృషి ఆధారంగానూ, వార్షిక సైటేషన్ డేటా ఆధారంగానూ గుర్తిస్తాయి. 2025 సంవత్సరానికి గానూ 61 మంది భారతీయ నేత్ర వైద్య శాస్త్రవేత్తలు వార్షిక ర్యాంకింగ్స్‌లో స్థానం సంపాదించుకోగా, వీరిలో 15 మంది ఎల్‌విపిఇఐకి చెందినవారు కావడం, ఎల్‌విపిఇఐ పరిశోధనా నాణ్యతనూ, అంతర్జాతీయ స్థాయినీ ప్రతిబింబిస్తుంది.

భారతదేశం నుంచి నేత్రవైద్య రంగంలో జీవితకాల ర్యాంకింగ్ పొందినవారు:

నేత్ర వైద్య రంగంలో తమ కృషికి గాను భారతదేశం నుంచి, ఎల్‌విపిఇఐకి చెందిన ఏడుగురు పరిశోధకులు నేత్రవైద్య జీవితకాల ర్యాంకింగ్‌లో స్థానం సంపాదించుకున్నారు:

1. డా గుళ్ళపల్లి ఎన్. రావ్
2. డా సావిత్రి శర్మ
3. ప్రొ బాలసుబ్రమణియన్ డి
4. డా మహ్మద్ జావిద్ అలీ
5. డా ప్రశాంత్ గర్గ్



LV Prasad Eye Institute Researchers in the Stanford/Elsevier Top 2% World Scientists Annual Rankings, Ophthalmology, India 2025

6. డా తారాప్రసాద్ దాస్
7. డా స్వాతి కలికి

ఈ గుర్తింపు భారతదేశం నుంచి మెరుగైన, ప్రపంచ స్థాయి పరిశోధనా ఫలితాలను సూచిస్తూ ఎల్‌విపిఇఐ పరిశోధకులను తమ రంగంలోని అత్యంత ప్రభావవంతమైన శాస్త్రవేత్తలలో ఒకరిగా నిలిపింది. ప్రపంచ స్థాయి ర్యాంకింగ్స్‌లో ఎల్‌విపిఇఐ మరియు భారతీయ నేత్ర వైద్యుల నిరంతర వృద్ధి పథం వినూత్నమైన, ప్రభావవంతమైన కంటి పరిశోధనా శక్తి కేంద్రంగా భారతదేశ స్థానాన్ని నొక్కి చెబుతుంది.

**భారతదేశం నుంచి నేత్ర వైద్య రంగంలో వార్షిక ర్యాంకింగ్, 2025:**

నేత్ర వైద్య రంగంలో తమ కృషికి గాను భారతదేశం నుంచి, ఎల్‌విపిఇఐకి చెందిన పదిహేను మంది పరిశోధకులు నేత్ర వైద్య వార్షిక ర్యాంకింగ్‌లో స్థానం సంపాదించుకున్నారు:

1. డా మహ్మద్ జావిద్ అలీ
2. డా స్వాతి కలికి
3. డా సావిత్రి శర్మ
4. డా ప్రశాంత్ గర్గ్
5. డా సయన్ బసు
6. డా రోహిత్ ఖన్నా
7. డా గుళ్ళపల్లి ఎన్ రావ్
8. డా స్వాతి సింగ్
9. డా తారాప్రసాద్ దాస్
10. డా జిల్ ఎలిజబెత్ కీఫ్
11. డా వివేక్ సింగ్
12. డా పవన్ కుమార్ వెర్కిచర్ల
13. ప్రొ బాలసుబ్రమణియన్ డి
14. డా మిలింద్ నీలకంఠ నాయక్
15. డా సుభద్ర జలాలి

స్టాన్‌ఫోర్డ్/ఎల్సెవియర్ టాప్ 2% సైంటిస్ట్ లిస్ట్ గురించి: స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం మరియు ఎల్సెవియర్ సంయుక్తంగా సిద్ధం చేసిన టాప్ 2% సైంటిస్ట్స్ లిస్ట్, ఆగస్టు 2025 నాటికి స్కోపస్–ఇండెక్స్ చేయబడిన కాంపోజిట్ సైటేషన్ స్కోర్‌ల ఆధారంగా రూపొందించబడింది. ఈ లెక్కింపు వివిధ దశలలో పారదర్శకమైన ప్రపంచస్థాయి పరిశోధనా నైపుణ్యాన్ని దృష్టిలో పెట్టుకుని, జీవితకాల కృషి, వార్షిక మెట్రిక్స్, సెల్ఫ్–సైటేషన్‌తో పాటు వైజ్ఞానిక ఉప–రంగాలలోని పరిశోధకుల కృషిని సముచితంగా పోల్చి చూసే ప్రక్రియలను కలిగి ఉంటుంది.